వ్యభిచారగృహంపై దాడి

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 21 : రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీప్రియ నగర్ కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ ఆదేశాల మేరకు ట్రాన్స్‌క్రోర్స్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది శుక్రవారం దాడులు నిర్వహించారు. ఓ నిర్వాహకురాలితోపాటు ఇద్దరు విటులు, ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి నుంచి ఐదు మోబైల్ ఫోన్లు, రూ.670 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిని సంబంధిత రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైకి అప్పగించినట్లు చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 21 : నగరంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు. ట్రాఫిక్ సీఐ ప్రసాద్ శుక్రవారం వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, కోర్టులో హాజరుపర్చారు. నగరంలోని పూలాంగ్ ప్రాంతానికి చెందిన ఆర్.మురళి, గోవూర్‌కు చెందిన డి.వెంకట్రాంరెడ్డి, శాఖాపూర్ గ్రామానికి చెందిన దేశెట్టి సుధాకర్‌కు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం తీర్పు చెప్పారని పోలీసులు వెల్లడించారు. మిగతా 8 మందికి రూ.15 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

కలిగోట్‌లో 'రైతు పాలంబడి'

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 21 : కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం –హైదరాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని కలిగోట్‌లో రైతు పాలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. లింగాకర్షక బుట్టల ఉపయోగం, విత్తనశుద్ధి ఉపయోగాలపై ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వెంకట్‌రెడ్డి వివరించారు. వరి పంటకు సోకే పురుగులు, వాటి నివారణకు తీసుకునే జాగ్రత్తలపై కేవీకే రుద్రూర్ శాస్త్రవేత్త విజయ్‌కుమార్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ్‌శంకర్ అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి హోన్నప్పగౌడ్ విత్తనశుద్ధి, లింగాకర్షక బుట్టల ఏర్పాటును ప్రయోగాత్మకంగా రైతులకు చేసి చూపించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేవిక, ఏఈవో శివప్రసాద్ పాల్గొన్నారు.

ముగ్గురు బిహారీ నిందితుల అరెస్టు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 21 : సౌత్ రూరల్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట్‌లో ఈనెల 19న అర్ధరాత్రి వాహనాలపై వెళ్తున్న వారిపై బిహార్ రాష్ట్రానికి చెందిన హమాలీలు దారి దోపిడీకి పాల్పడిన ఘటన కలకలం సృష్టించింది. ఈ కేసులో బిహార్‌కు చెందిన ముగ్గురు నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. ఎడపల్లి మండల పరిధిలోని కుర్నాపల్లికి చెందిన ఫొటోగ్రాఫర్ గీతేశ్ బైక్‌పై వెళ్తుండగా దాడి చేసి కెమెరాతో పాటు సెల్‌ఫోన్, నగదు దోచుకోవడంతోపాటు మరో ఇద్దరిపై దాడి చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సౌత్ రూరల్ సీఐ సురేశ్‌కుమార్ తన కార్యాలయంలో శుక్రవారం వెల్లడించారు. కొత్తపేట్ శివారులోని శ్రీ గంగ రైస్‌మిల్‌లో హమాలీలుగా పనిచేస్తున్న కుందన్‌కుమార్, విజయ్‌కుమార్, సుందర్‌కుమార్ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నేరం చేసినట్లు అంగీకరించడంతో వారిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపర్చారు. కేసును ఛేదించిన సౌత్ రూరల్ సీఐ సురేశ్‌కుమార్,ఎస్సై ఆరిఫ్, సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశం

వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అధికారులు

కంఠేశ్వర్, ఫిబ్రవరి 21 : శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పర్యవేక్షణ తదితర అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లకు చేపడుతున్న చర్యలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్‌మహతో తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, అదనపు డీసీపీ కె.రామచంద్రారావు, ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి, డీటీడబ్ల్యూవో నాగూరావు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఎంఎంపీటీఎఫ్ అమలుకు సహాయ సహకారాలందించాలి

- ఎంఎంపీటీఎఫ్ కేంద్ర ప్రతినిధులు
- పైలెట్ ప్రాజెక్టుగా నిజామాబాద్ జిల్లా ఎంపిక

కంఠేశ్వర్, ఫిబ్రవరి 21 : ఎంఎంపీటీఎఫ్ అమలుకు సహాయ సహకారాలందించాలని ఆ సంస్థ కేంద్ర ప్రతినిధులు కోరారు. వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిస్థాపకతను మెరుగుపర్చాలన్న లక్ష్యంతో యూఎన్‌వో ద్వారా ప్రయోగాత్మకంగా అమలుచేయనున్న మైగ్రేషన్ మల్టీ ఫార్చునర్ ఫండ్ (ఎంఎంపీటీఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని కోరుతూ నిజామాబాద్ కలెక్టర్, జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశం, పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్‌ను అమలు చేయాల్సిన విధానం, యూఎన్‌వో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందించే తోడ్పాటుపై వివరించారు. జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతులపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వారికి వివరించారు. కార్యక్రమాన్ని జిల్లాలో పక్కాగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో సాయాగౌడ్, వాజిద్ హుస్సేన్, శ్రీనివాస్, రసూల్ బీ, జగన్నాథాచారి, శ్రీనివాస్, ప్రదీప్‌కుమార్, నర్సయ్య, వెంకటేశ్, జగన్మోహన్, లిస్సీ జోసెఫ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అనిల్, వాసిల్ పాల్గొన్నారు.

ముగిసిన న్యాక్ బృందం పర్యటన

- గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా పరిశీలన

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 21 : గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన ముగిసింది. బుధ, గురువారాల్లో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కమిటీ కళాశాలలో పరిశీలనలు జరిపింది. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ పరిశీలన బృందం చైర్మన్ దేవుని భారతి, సభ్యులు మహ్మద్ ఖాలిద్, గురునాథ్ రెండు రోజులతో పాటు అకడమిక్, నాన్ అకడమిక్ అంశాలు, విద్యార్థుల ప్రగతి, వసతుల కల్పనపై ఆరా తీశారు. బుధవారం రాత్రి వరకు బృందం సభ్యులు వారి షెడ్యూల్ ప్రకారం పరిశీలన జరిపారు.

ఎస్సైని ఢీకొట్టిన కారు గుర్తింపు

- అద్దె కారు అప్పగించి, పరారీలో నిందితులు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 21 : నగరంలో ఆరురోజుల క్రితం వాహనాల తనిఖీ చేపడుతున్న ఫోర్త్ టౌన్ ఎస్సై-2 ఉదయ్ కుమార్‌ను ఢీ కొట్టిన కారును పోలీసులు శుక్రవారం గుర్తించారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలతో దవాఖానలో ఎస్సై చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తులు కారును నిలిపకుండా అక్కడి నుంచి పరారయ్యారు. నగరంలోని పలు సీసీ కెమెరాలను పరిశీలించి, రెండు రోజుల క్రితం కారును గుర్తించిన పోలీసులు.. సీజ్ చేసి ఠాణాకు తరలించినట్లు తెలుస్తున్నది. కార్లను అద్దెకు ఇచ్చే ఓ వ్యక్తి నుంచి పలువురు అద్దెకు తీసుకొని, ఎస్సైని ఢీకొట్టి పరారైనట్లు పోలీసుల విచారణలో తేలింది. కారు అద్దెకు ఇచ్చిన వ్యక్తికి అప్పగించి, అప్పటి నుంచి పరారీలో ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చేపడుతున్నారు.

అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం

- పల్టీ కొట్టిన వాహనం
- పలువురికి గాయాలు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 21 : నిజామాబాద్ రూరల్ పరిధిలోని మల్లారం అటవీప్రాంతంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. రూరల్ ఎస్సై మహ్మద్ ఆరిఫ్ కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ, పిట్లం మండలాలకు చెందిన ఏడుగురు తూఫాన్ వాహనంలో కుంభమేళా యాత్రకు వెళ్లి, బాన్సువాడ వైపు వస్తున్నారు. మల్లారం గ్రామశివారులోని అటవీ ప్రాంతంలో మూలమలుపు వద్ద ఎదురుగా ద్విచక్రవాహనం రావడంతో రెండు వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో తూఫాన్ వాహనం పల్టీకొట్టి, అందులోని పలువురికి గాయాలయ్యాయి. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. అదే సమయంలో సౌత్ రూరల్ సీఐ సురేశ్‌కుమార్, రూరల్ ఎస్సై ఆరిఫ్ అటువైపుగా వెళ్తుండగా రోడ్డుప్రమాదాన్ని గమనించి, 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులకు దవాఖానకు తరలించారు. ద్విచక్రవాహనంపై ఉన్న క్షతగాత్రుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కారును ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

- ఒకరి మృతి, మరో ముగ్గురికి గాయాలు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామ కమాన్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు కారును వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు బోల్తా పడి నలుగురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా షేక్ అబ్దుల్ రహమాన్ (25) మృతిచెందినట్లు తెలిపారు. సయ్యద్ అయూబ్ అలీని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కేర్ దవాఖానకు, మోయిను ద్దీన్, షహీద్‌ను నిజామాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించినట్లు చెప్పారు. మృతుడి తండ్రి షేక్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్సు, బైక్ ఢీ

- ముగ్గురికి గాయాలు

రామారెడ్డి/ సిరికొండ, ఫిబ్రవరి 21: రామారెడ్డి మండలంలోని స్కూల్ తండా శివారులో శుక్రవారం ఆర్టీసీ బస్సు బైకును ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం.. కామారెడ్డి నుంచి భీమ్‌గల్ వెళ్తున్న బస్సు.. స్కూల్ తండా వద్ద బైక్‌ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో బైక్‌పై కొండాపూర్ వెళ్తున్న స్వామితోపాటు మరోఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బస్సును పోలీసులు రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై చర్యలు తప్పవు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 21 : నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ హెచ్చరించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలున్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేస్తామన్నారు. మెడికల్ షాపుల్లో అబార్షన్ కోసం వాడే మందులను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు ఉంటేనే విక్రయించాలన్నారు. స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులు, రిపోర్టులు క్రమం తప్పకుండా నమోదు చేయాలని, రికార్డులు సక్రమంగా లేకపోతే రెన్యువల్ చేయబోమని స్పష్టంచేశారు. సమావేశంలో రేడియాలజిస్టులు, పిల్లల వైద్యులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

నిరసన తెలుపుతున్న బ్యాంకు సిబ్బంది

ఖలీల్‌వాడి/ కంఠేశ్వర్, ఫిబ్రవరి 21 : జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద ఉన్న ఎస్‌బీఐ ఎదుట బ్యాంకు సిబ్బంది శుక్రవారం నిరసన తెలిపారు. వారానికి ఐదు రోజుల పనిదినాలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగుల గ్రాడ్యువిటీని రూ. 25 లక్షలకు పెంచాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు రమేశ్, గురునాథ్, ప్రమోద్‌కుమార్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.

టీయూలో సేవాలాల్ మహరాజ్ జయంతి

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ జయంతిని టీయూలో గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు మాట్లాడారు. బంజారాల సంప్రదాయ వస్త్రాల ప్రదర్శనను విద్యార్థులు, ఆచార్యులు ఆసక్తిగా అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ యాదగిరి, ప్రిన్సిపాల్ ఆరతి, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్, డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా సభ్యుడు డాక్టర్ బిలోజీనాయక్, గిరిజన శక్తి యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీనూనాయక్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లింక్‌లైన్ పనులు, ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

ఇందల్వాయి, ఫిబ్రవరి 21 : మండలంలోని సిర్నాపల్లి సబ్‌స్టేషన్‌లో రూ. 30 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు ఎక్స్‌టెన్షన్ వీసీబీఎస్ పనులను డీఈ రమేశ్ శుక్రవారం ప్రారంభించారు. గౌరారం సబ్‌స్టేషన్ నుంచి సిర్నాపల్లి సబ్‌స్టేషన్ వరకు రూ. 69 లక్షలతో ఏర్పాటు చేసిన 33 కేవీ లింక్ లైన్, నల్లవెల్లిలో ఒక 100 కేవీ, రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ జ్ఞానేశ్వర్, ఎస్ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలి

కోటగిరి, ఫిబ్రవరి 21 : మండలకేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆదేశించారు మండల కేంద్రంలోని మైనార్టీ పాఠశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతులు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మహ్మద్ అబ్దుల్ ఖాలిక్, పీఆర్ ఏఈ నవదీప్ గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

అదృశ్యమైన తల్లీ కొడుకు ఆచూకీ లభ్యం

కోటగిరి, ఫిబ్రవరి 21 : ఈనెల 5న అదృశ్యమైన మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బండారి జ్యోతి తన ఏడాదిన్నర బాబు ఆచూకీ లభించింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జ్యోతి, బాబు అదృశ్యం కాగా వారి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రెండు బృందాలుగా ఏర్పడి పలు ప్రాంతాల్లో గాలించామని తెలిపారు. వారిని కరీంనగర్‌లో శుక్రవారం పట్టుకొని, కోటగిరి పోలీస్ స్టేషన్‌లో కుటుంబసభ్యులకు అప్పగించామని తెలిపారు. పోలీస్ బృందాన్ని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు.

బేటీ బచావో - బేటీ పడావోపై అవగాహన

రుద్రూర్, ఫిబ్రవరి 21 : మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. జిల్లా కో–ఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ.. బాల్యవివాహాలు, భ్రూణ హత్యలను అడ్డుకోవాలని, తెలిస్తే సమాచారం ఇవ్వాలని విద్యార్థినులకు సూచించారు. డీహెచ్‌ఈడబ్ల్యూ ఎస్ఎఫ్ఐ పుష్ప వీడియో ద్వారా బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, తహసీల్దార్ తారాబాయి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, జిల్లా కోఆర్డినేటర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బేస్‌బాల్ బాలికల ప్రాబబుల్స్ జట్టు ఎంపిక

ఎంపికైన క్రీడాకారులు

డిచ్‌పల్లి/ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 21: సుద్దపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం జిల్లా బేస్‌బాల్ బాలికల ప్రాబబుల్స్ జట్టు (25 మంది క్రీడాకారులు)ను ఎంపిక చేసినట్లు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్.మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ తెలిపారు. ఈనెల 23 నుంచి 27 వరకు ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరం నిర్వహించి, తుది జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టు ఈనెల 28 నుంచి మార్చి 2 వరకు గజ్వేల్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ నళిని, సీనియర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాళ్లు స్వప్న, వనిత, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో బేస్‌బాల్ బాలుర ప్రాబబుల్స్ జట్టును ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పోతంగల్, ఫిబ్రవరి 21 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆత్మీయులకు ఎమ్మెల్యే వేముల పరామర్శ

సుంకెట్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పరమేశ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల

మోర్తాడ్, ఫిబ్రవరి 21: మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో శుక్రవారం పలువురు ఆత్మీయులను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. సుంకెట్ గ్రామశాఖ అధ్యక్షుడు పరమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలుకావడంతో ఆయనను పరామర్శించి, సంఘటనకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తండ్రిని కోల్పోయిన బీఆర్ఎస్ నాయకుడు మహిపాల్, ఇటీవల నానమ్మను కోల్పోయిన మహేశ్‌ను పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ బద్దం రవి, నాయకులు గణేశ్, సుభాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీరు వృథా ..

తాధికారులు సూచిస్తు పైపులైను పగిలిపోయి వృథాగా పోతున్న నీరు

వేల్పూర్, ఫిబ్రవరి 21: ఒకవైపు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నన్నారు. అయినా కింది స్థాయి అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని మోతె గ్రామం సమీపంలో ఉన్న వాగు నుంచి తాగునీటికి సంబంధించిన పైపులైన్ బ్రిడ్జిపై నుంచి వేశారు. వంతెనపై పైపులైన్ పగిలిపోయి నీరు వృథాగా పోతున్నది. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. సంబంధించిన అధికారులు ఇకనైనా స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

మాక్లూర్, ఫిబ్రవరి21: మండలంలోని సట్లాపూర్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి శుక్రవారం అధికారికంగా నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ప్రత్యేకాధికారులు సేవాలాల్ మహరాజ్, జగదాంబమాత ఆలయంలో నిర్వహించిన బోగ్‌భండార్ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా గిరిజనులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. పీర్‌సింగ్‌నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ముత్తెన్న, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఒడ్డెన్న యాదవ్, అంబునాయక్, సురేశ్‌నాయక్, చందు, ప్రేమ్, తండావాసులు పాల్గొన్నారు.

సట్లాపూర్ తండాలో పూజలు చేస్తున్న అధికారులు

ప్రభుత్వ దవాఖాన తనిఖీ

కమ్మర్‌పల్లి ప్రభుత్వ దవాఖానలో సిబ్బంది, డాక్టర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్

మోర్తాడ్, ఫిబ్రవరి 21: కమ్మర్‌పల్లి ప్రభుత్వ దవాఖానను శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా పీహెచ్‌సీలో ఓపీ, సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయం ప్రకారం మందులు అందజేయాలని, ప్రతి శుక్రవారం పీహెచ్‌సీ పరిధిలో ఫ్రైడేడ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు నరసింహస్వామి, సూపర్‌వైజర్ మారుతి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

దొన్కల్‌లో ఫ్రైడేడ్రైడే

దొన్కల్ గ్రామంలో కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. నీటినిల్వ కారణంగా దోమలు పెరిగి అనారోగ్యాల బారిన పడే అవకశం ఉంటుందని చెప్పారు. సూపర్‌వైజర్ మారుతి, సిబ్బంది దివ్యశ్రీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఏర్గట్లలో బహుమతులు గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బాల్కొండ/ఏర్గట్ల, ఫిబ్రవరి 21: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల్కొండ మండలం చిట్టాపూర్‌లోని జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు శుక్రవారం పద్య పఠన పోటీలు, తెలుగువాణి శతకధారణ సభ నిర్వహించారు. విశ్రాంత తెలుగు ఉపన్యాసకుడు తల్లి వజ్జల మహేశ్‌బాబు రచించిన తెలుగువాణి శతకంలోని 108 నీతి పద్యాలను వరుస క్రమం తప్పకుండా చూడకుండా పద్యాలను చాందిని, వినీత, భవిష్యత, లాస్యశ్రీ, శరత్‌చంద్ర ఆలపించారు. అనంతరం నిర్వహించిన పద్యపఠన పోటీల్లో ఉన్నత స్థాయిలో చాందిని, శరత్‌చ